# VSM COLLEGE (A) : RAMACHANDRAPURAM
# NATIONAL SERVICE SCHEME
# 2019-20

## Camp conducted at : Venturu Village, Rayavaram Mandal

## Camp Activities Schedule

| Day | Date | Activity |
|---|---|---|
| I | 03-12-2019 | Inauguration of camp and activities performed in the camp was announced |
| II | 04-12-2019 | Conducting awareness to villagers on "POSHAN ABHIYAN" programme |
| III | 05-12-2019 | Conducting "Blood grouping" to the High students and conducting awareness programme on "Disaster Management" in collaboration with Red Cross society |
| IV | 06-12-2019 | Conducting " Digital Literacy" programme to the High Students |
| V | 07-12-2019 | Conducting Awareness programme on " Women Health and Safety" to the High school Girls students |
| VI | 08-12-2019 | Conducting awareness programme on " Plastic Awareness" and distributed cloth bags to villagers |
| VII | 10-12-2019 | Conducting "Plantation Programme" in the school ground with the help of Grama panchayat members |

**NSS volunteers conducted awareness on "POSHAN ABHIYAN" to villagers.**





## పోషకాహారంతోనే ఆరోగ్యం

**రాయవరం, డిసెంబరు 9:** ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యవంతులౌతారని పంచాయతీ కార్యదర్శి సావిత్రి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని వెంటూరులో రామచంద్రపురం వీఎస్ఎం కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిర్వహిస్తున్న సేవాశిబిరంలో భాగంగా పోషకాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యదర్శి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులతో పాటు ప్రతిఒక్కరికి పోషకాహారం విశిష్టతను తెలియజేసేందుకు కేంద్రం పోషణ అభియాన్ నిర్వహిస్తోందన్నారు. అనంతరం గ్రామంలో వలంటీర్లు పోషకాహారంపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.ఫణికుమార్, ఎస్.మణికంఠ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Tue, 10 D https://e

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

వెంటూరు (రాయవరం): పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని రామచంద్రపురం వీఎస్ఎం కళాశాల యూనిట్-3, 5 ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు ఎం.ఫణికుమార్, ఎస్.మణికంఠ అన్నారు. వీఎస్ఎం కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సోమవారం గ్రామంలో 'పోషణ్ అభియాన్'లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీనుద్దేశించి ఫణికుమార్, మణికంఠ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో పోషకాహారం మనకు అందుబాటులో ఉంటుందన్నారు. పోషకాహారం సరిగ్గా తీసుకుంటేనే ఆరోగ్యవంతంగా ఉంటామని, ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే మంచి ఆలోచనలు వస్తాయన్నారు. పౌష్టికాహార ప్రాధాన్యతను తెలియజేసేందుకు వలంటీర్లతో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. అవగాహన ర్యాలీలో పంచాయతీ సచివాలయ సిబ్బంది సావిత్రి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాక్షి Tue, 10 December 2019
https://epaper.sakshi.com/c/46596285

**NSS volunteers conducted “Blood Grouping” programme to High school students.**




**Awareness progarmme on “Disasater Management” in collaboration with**

**Indian Red Cross Society**



# రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు



**విద్యార్థులకు బ్లడ్ గ్రూపు నిర్ధారణ పరీక్ష చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్స్**

**వెంటూరు (రాయవరం):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కాకినాడ వారి సహకారంతో వెంటూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం బ్లడ్ గ్రూపింగ్ నిర్ధారణ పరీక్షలు చేశారు. రామచంద్రపురం వీఎస్ఎం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–3, యూనిట్–5 విద్యార్థులు గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారులు ఎం.ఫణికుమార్, ఎస్.మణికంఠల పర్యవేక్షణలో బ్లడ్ గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేశారు. హెచ్ఎం అనుసూరి నారాయణరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 05 December 2019
https://epaper.sakshi.com/c/46

# డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

వెంటూరు (రాయవరం): ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ప్రమాదంలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలి? అన్న అంశంపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. వెంటూరులో ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా విద్యార్థులకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డి.ప్రకాష్‌కుమార్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ డి.అప్పలరాజు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ తుపాన్లు, అగ్ని ప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం లేకుండా చూడాలన్నారు. అలాగే ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించాలన్నారు. వీఎస్ఎం కళాశాలకు చెందిన 3,5 యూనిట్లకు చెందిన ప్రోగ్రామ్ అధికారులు ఎం.ఫణికుమార్, ఎస్.మణికంఠలు ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు.

సాక్షి Fri, 06 December 2019
https://epaper.sakshi.com/c/46032905

**Conducted "Digital Literacy" programme to the high students by NSS volunteers and Faculty members put good effort to teach about the digitalization of world and provided VSM College Computers lab for them to practice some effective tools.**





**Conducted awareness programme on “Women Health and Safety” by Smt. “K. Muni Lakshmi”, Vice President of Pyramid Dhyana Mandir.**






# ఆరోగ్యం, భద్రతపై విద్యార్థులకు అవగాహన

రాయవరం, డిసెంబరు 6: మండలంలోని వెంటూరు గ్రామంలో శుక్రవారం ఆరోగ్యం, భద్రతపై అవగాహన కల్పించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న యోగా గురువు వెలగల ఫణికృష్ణారెడ్డి మాట్లాడుతూ ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమతుందన్నారు. పిరమిడ్ ధ్యాన కేంద్రం కోఆర్డినేటర్ మునిలక్ష్మి మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులను ఎదుర్కొంటున్న సమస్యలను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన భద్రత చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.ఫణికుమార్, ఎస్. మణికంఠ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Sat, 07 December 2019
https://epaper.andhrajyothy.com/c/4658606

ఈనాడు
epaper.eenadu.net

# బాలికల సంరక్షణపై అవగాహన సదస్సు

వెంటూరు (రాయవరం), న్యూస్‌టుడే: మండలంలోని వెంటూరు జడ్పీ పాఠశాలలో బాలికల సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రామచంద్రపురం వీఎస్ఎం కళాశాల ఎన్.ఎస్.ఎస్. సేవా విభాగం 3, 5 యూనిట్ల అధికారులు ఫణికుమార్, మణికంఠల ఆధ్వర్యంలో బాలికల ఆరోగ్యం, పరిరక్షణ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిరమిడ్ ధ్యాన మందిరం శిక్షకురాలు మునిలక్ష్మి, యోగా గురువు వెలగల ఫణికృష్ణారెడ్డి ఆరోగ్య రక్షణ అంశాలను వివరించారు.

Date : 07/12/2019 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, MANDAPETA ) PageNo : Page 02

**Conducted awareness programme on "Anti Palstic Environment" to villagers and distributed eco-friendly covers**





ఈనాడు
epaper.eenadu.net

## ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి పెనుముప్పు

వెంటూరు (రాయవరం), న్యూస్‌టుడే: ప్లాస్టిక్ సంచుల వాడకంతో పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని రామచంద్రపురం వీఎస్ఎం కళాశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంటూరులో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ 3, 5 యూనిట్ల సేవా శిబిరం ముగింపు సభలో ఆయన మాట్లాడారు. నార లేదా వస్త్ర సంచుల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాస్ మాట్లాడుతూ దుకాణాల వద్ద ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందన్నారు. కేజీ పాత ప్లాస్టిక్ సంచులు తెచ్చి ఇస్తే పంచాయతీ వద్ద కేజీ బియ్యం ఇస్తామన్నారు. తొలుత ఎన్ఎస్ఎస్ యూనిట్ కార్యక్రమాల పర్యవేక్షణాధికారులు ఫణికుమార్, మణికంఠల పర్యవేక్షణలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ పలు కూడళ్ల వద్ద ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానికులకు నార సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీఎస్ఎం కళాశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్

Date : 11/12/2019 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, MANDAPETA ) PageNo : Page 02


వెంటూరులో సేవాశిబిరం ముగింపు సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్

## ‘ప్రజలను చైతన్యపరచాలి’

**రాయవరం, డిసెంబరు 10:** ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉత్తమ సేవలు అందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని రామచంద్రపురం వీఎస్ఎమ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్వీ కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వెంటూరులో కళాశాల యూనిట్ 3, యూనిట్ 5 వలంటీర్ల సేవా శిబిరం ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. వలంటీర్లు నిరంతరం సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వారం పాటు వెంటూరులో చేపట్టిన కార్యక్రమాలను పలువురు వక్తలు కొనియాడారు. తొలుతగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణం, జీవరాశికి కలిగే ముప్పును వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.ఫణికుమార్, ఎస్.మణికంఠ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Wed, 11 December 2019 https://epaper.andhrajyot

## ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి

వెంటూరు (రాయవరం): ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ ఎం.ఫణికుమార్, ఎస్.మణికంఠ పేర్కొన్నారు. రామచంద్రపురం వీఎస్ఎం కళాశాల యూనిట్ 3,5 ఆధ్వర్యంలో మంగళవారం ప్లాస్టిక్ వినియోగంలో కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా వినియోగించడం వల్ల కాలుష్యం పెరిగిపోతుందని, భూ వాతావరణం వేడెక్కిపోతుందని వారు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు.

### ముగింపు సమావేశం

ఈ నెల 3వ తేదీ నుంచి మండలంలోని వెంటూరులో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మంగళవారంతో ముగిసింది. ముగింపు సమావేశంలో వీఎస్ఎం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్వీ కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసాన్ని పెంచేందుకే ఎన్ఎస్ఎస్ శిబిరాలు దోహదపడతాయన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో వారం రోజులపాటు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వివిధ అంశాల్లో ప్రత్యేక సేవలు అందించారన్నారు. క్రమశిక్షణతో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. సమావేశంలో జడ్పీహెచ్ఎస్ ఇన్‌చార్జ్ హెచ్ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.


ప్లాస్టిక్ వినియోగంపై కలిగే అనర్థాలను వివరిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

సాక్షి Wed, 11 December 2019 https://epaper.sakshi.com/c/46732796

**Condcuted "Plantation Programme" in school premises**





ఈనాడు
epaper.eenadu.net



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న హెచ్‌ఎం నారాయణరావు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

## మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

వెంటూరు(రాయవరం): మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని వెంటూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరావు పేర్కొన్నారు. వెంటూరులో రామచంద్రపురం వీఎస్ఎం డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు నిర్వహిస్తున్న సేవాశిబిరంలో శనివారం పాల్గొని మాట్లాడారు. 3,5 యూనిట్ల పర్యవేక్షణ అధికారులు ఫణికుమార్, మణికంఠ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి సావిత్రి, స్థానికులు పాల్గొన్నారు.

Date : 08/12/2019 EditionName : ANDHRA PRADESH( EAST GODAVARI, MANDAPETA ) PageNo : Page 02

## 'పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి'

రాయవరం, డిసెంబరు 7: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మొక్కలను నాటాలని వెంటూరు పంచాయతీ కార్యదర్శి సావిత్రి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని వెం టూరులో రామచంద్రపురం వీఎస్ఎం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా శిబిరంలో భాగంగా మొక్కలను నాటారు. ఈసందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ మానవ మనుగడ పర్యావరణంతోనే ముడిపడి ఉం దన్నారు. మొక్కలను నాటడంతోపాటు సంరక్షించాలని కార్యదర్శి పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని పలు ప్రదేశాల్లో ఎన్ ఎస్ఎస్ వలంటీర్లు సుమారు 50 మొక్కలను నాటారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పొట్నూరి ఈశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 3, యూనిట్-5 ప్రొగ్రాం ఆఫీసర్లు, ఎం.ఫణికుమార్, ఎస్.మణికంఠ, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న వలంటీర్లు

ఆంధ్రజ్యోతి ABN Sun, 08 December 2019 https://epaper.andhra;

# VSM COLLEGE (A) : RAMACHANDRAPURAM
# NATIONAL SERVICE SCHEME
# 2019-20

## Camp conducted at : Narasapurapupeta Village, Ramachandrapuram Mandal

| Day | Date | Activity |
|---|---|---|
| 1 | 17-12-2019 | Painting |
| 2 | 18.12.2019 | Poshana Awareness Programme |
| 3 | 19-12-2019 | Panchayat and Road Cleaning Programme |
| 4 | 20.1202019 | Tree Plantation |
| 5 | 21.12.2012 | Health Check up |
| 6 | 22.12.2019 | Swatccha Bharat |

# Tree Plantation






# Health check-up programme







## Literacy programme




## Youth Leadership Training



## POSHANA Awareness programme in Narasapurapupeta village




## Panting programme in primary school, Narasapurapupeta



## Panchayat and roads cleaning programme




## Swatch bharat programme in Primary school, Narasapurapupeta



**Literacy Programme**




**Communication Skills and Aptitude Skills Training**



**Youth Leadership Training**






**AIDS Awareness Rally on AIDS DAY (01.12.2019)**





**Covid-19 Activities: Distribution of Vegetables**



